# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం






నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 6. నేటి నుండి వంద రోజులపాటు నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పొట్టేపాలెం గ్రామం, స్వర్ణాల చెరువు నందు నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీటి భద్రతను నీటి సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులపై ఉంచడం హర్షణీయం.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వంద రోజులపాటు జరగనుంది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం చెరువు పనులను గుర్తించడం, అనుమతులు మంజూరు చేయించడం, పనులు చేయడం, నివేదికలు మరియు పత్రాలను సమర్పించడం, అదేవిధంగా చేసిన పనులను ప్రజలందరికీ తెలియజేయడం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అదేశాల మేరకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో ప్రారంభించడం జరిగింది. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రైతులకు ఇబ్బంది కలుగకుండా, భారీ వర్షాలు కురిసినా వర్షపు నీటిని చెరువులోకి చేరే విధంగా చేయడం, రైతులకు మేలు జరిగేలా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది. భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం, ప్రజాప్రతినిధులను, ప్రజలను, రైతులను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం చాలా సంతోషకరం.టిడిపి

# మృతి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం కాకాణి పూజిత





నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 6. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఇటీవల ప్రకాశం జిల్లా,మార్కాపురం వద్ద ప్రమాదం జరిగి, బస్సు కాలిపోయిన సంఘటనలో మృతి చెందిన ముత్తంగి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు గ్రామ పంచాయతీ, వెంకటేశ్వర నగర్ లోని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పిన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ముత్తంగి వెంకటేశ్వర్ల కుటుంబానికి అందజేసిన కాకాణి పూజిత పొదలకూరు లో ఇటీవల ప్రమాదానికి గురైన శ్రీను ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పూజితలి వెంకటేశ్వర్లు ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం నిండు ప్రాణం పోయిన తర్వాత వెనక్కి తీసుకురాలేం రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు ఇకపై జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి కూటమి పాలనలో అత్యవసర సేవలు కుప్పకూలాయి ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను ఆదుకోవాల్సిన అత్యవసర (108 )వైద్య సేవలు పూర్తిగా పడకేసాయి కూటమిపాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుంది మృతుడు వెంకటేశ్వర్లు కు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పూజిత

# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 6. మన ఊరు మన జెండా కార్యక్రమం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది:-బిజెపి నేత గండి.రఘురామయ్య భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాళెం మండల కార్యాలయంలో పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని మండల పూర్వ అధ్యక్షులు గండి.రఘురామయ్య ఆధ్వర్యంలో పార్టీ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఆలూరు.నాగవేణి మాట్లాడుతూ బిజెపి 47 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎంతో శ్రమించిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోవు రోజులలో పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలని ఆకాంక్షించారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు, బుచ్చిరెడ్డిపాళెం రూరల్ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మాచవరం.శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం 06-04-1980వ సంవత్సరం నుండి ఈనాటి వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కొరకు క్షేత్రస్థాయిలో కష్టపడే అవకాశాన్ని తనకు ఇచ్చిన బుచ్చిరెడ్డిపాళెం మండల నాయకులు,కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బి.జె.పి ఓ.బి.సి మోర్చా తిరుపతి జిల్లా ఇంచార్జ్ గంజం.పెంచల ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై...దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మా మానవతావాదానికి కట్టుబడి....పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలని అంత్యోదయ స్ఫూర్తితో.... సబ్ కా సాథ్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ నినాదమే విధానంగా... అటల్-అద్వానీ తదితర అగ్ర నేతల మార్గదర్శనంలో శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో భరతమాత కీర్తి శిఖరాలను దిగంతాలకు వ్యాప్తి చేసే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు,అభిమానులు,మద్దతుదారులు భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జడపల్లి.రవణమ్మ,మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షేక్.ఖాసిం,బి.జె.పి మండల ప్రధానకార్యదర్శి అల్లం.మస్తానయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నెల్లూరు.సుబ్రహ్మణ్యం,బి.జె.పి సీనియర్ నాయకులు మచ్చా.కోటేశ్వరరావు,ఓబిసి మోర్చా నాయకులు నీలం. వెంకటేశ్వర్లు,యువ మోర్చా మండల అధ్యక్షుడు కాకు.మధుసూదన్, యువమోర్చా నాయకుడు గంజం.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా మారుస్తాం : మంత్రి నారాయణ





తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,ఏప్రిల్ 6. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను చెత్త రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టనాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.చంద్రగిరి నియోజకవర్గం లోని రామాపురం డంపింగ్ యార్డును ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాస్, పులివర్తి నాని , తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి ,కమిషనర్ మౌర్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసి 123 మున్సిపాలిటీలను చెత్తమయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 85 లక్షల టన్నుల చెత్తను తొలగించామని, భూగర్భంలో పేరుకుపోయిన మరో 68 లక్షల టన్నుల వ్యర్థాలను రెండు నెలల్లో క్లియర్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సింగపూర్, టోక్యో తరహాలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లే దీనికి పరిష్కారమని భావించిన సీఎం చంద్రబాబు, రాష్ట్రంలో ఆరు కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. త్వరలోనే నెల్లూరు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, కర్నూలు, కడప పట్టణాల్లో ఈ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని, వీటి ద్వారా రోజుకు 7000 టన్నుల చెత్తను విద్యుత్తుగా మారుస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ వెల్లడించారు. అనంతరం మంత్రి శెట్టిపల్లి భూములను పరిశీలించారు.

# రేప్ కేసులో నిందితుడు అరెస్ట్



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,ఏప్రిల్ 6. ఈనెల 2న ఓ మహిళపై అత్యాచారయత్నం చేసిన ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ముందు ప్రవేశపెట్టారు అలిపిరి పోలీసులు. నిందితుడు శ్రీనివాసన్ రెడ్డికి 14 రోజుల రిమాండ్ ను విధించింది. శ్రీరామ్ నగర్ లో అద్దెకు ఉంటున్న మహిళపై ఆ ఇంటి యజమాని బలత్కారయత్నం చేశారు. దీంతో ఆ మహిళ పుట్టింటికి వెళ్లి బంధువుల సహాయముతో అలిపిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మహిళకు వైద్య పరీక్షలు అనంతరం ఆమె ఫిర్యాదు మేరకు రేప్ కేసు నమోదు చేశారు. దీంతో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం కోర్టులో ప్రవేశపెట్టారు నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు అలిపిరి పోలీసులు తెలిపారు.

# జలధార పండగ రైతుబాంధవుడు ఆనం





సంగం ఏప్రిల్ 6. ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలంలో జలధార పండుగ.... రైతుబాంధవుడు ఆనం జిందాబాద్ అంటూ అన్నదాతల జేజేలు..గంగమ్మ తల్లికి చీర సారె సమర్పించి రూ. 84.75 లక్షలతో గాంధీజన సంఘం వద్ద కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్‌లో పూడికతీత పనులను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సీఎం చంద్రబాబునాయుడు పిలుపు మంత్రి ఆనం సారథ్యంలో ఆత్మకూరులో ప్రతి నీటిబొట్టును కాపాడడమే సంకల్పంగా జలధార జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ పై అన్నదాతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంగంలో చేపట్టిన జలసిరి కార్యక్రమానికి భారీగా విచ్చేసిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, అన్నదాతలు మెట్ట ప్రాంతంలో జలసిరులు కురిపించేందుకు నిరంతరం కృషిచేస్తున్న అపరభగీరథుడు మంత్రి ఆనంకు జేజేలు పలుకుతూ ఘనస్వాగతం పలికిన స్థానిక రైతులు ఆత్మకూరు నియోజకవర్గ మెట్ట ప్రాంతాల్లోని చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు అన్ని చెరువులు, పంట కాలువలను జలధారలతో నింపడమే లక్ష్యంగా నీటి భద్రతపై సాగునీటి సంఘాల నిర్వాహకులు, రైతులతో మంత్రి ఆనం సమాలోచనలు.

# 9 మంది పోలీసులకు మరణ శిక్ష..

## తమిళనాడు మదురై బెంచ్ సంచలన తీర్పు..





తిరుపతిక్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 6. తమిళనాడు రాష్టం మదురై సాతాంకులం పోలీస్ స్టేషన్ లో జరిగిన కస్టడీ మరణాల కేసులో 9 మంది పోలీసులకు ఉరిశిక్ష విధించింది మదురై బెంచ్ ధర్మశానం. 2020లో సంచలనం రేపిన సాతాంకులం తండ్రీ-కొడుకుల కస్టడీ మరణాల కేసులో దోషులుగా తేలిన తొమ్మిది మంది పోలీసులకు ప్రత్యేక కోర్టు సోమవారం (ఏప్రిల్ 6) ఉరిశిక్ష విధించింది. దోషులైన శ్రీధర్, రఘుగణేష్, మురుగన్, బాలకృష్ణన్, ముత్తురాజ్, చెల్లదురై, థోమన్ ఫ్రాన్సిస్, సముదురై, వెయిల్ముత్తులకు కోర్టు మరణదండన విధించింది. వీరిలో శ్రీధర్‌కు అదనంగా రూ. 15 లక్షల జరిమానా కూడా విధించింది. ఈ కేసు అప్పట్లో రాష్ట్రాన్ని కుదిపేసి, ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసిన అత్యంత దారుణమైన కస్టడీ మరణాల ఘటనకు సంబంధించి సుదీర్ఘ విచారణ, సాక్ష్యాల పరిశీలన అనంతరం నిందితులు అత్యంత ఘోర నేరానికి పాల్పడ్డారని కోర్టు తేల్చింది.

జరిగిన నేరం..

2020 జూన్ 19న, లాక్‌డౌన్ నిబంధనలకంటే ఎక్కువసేపు మొబైల్ ఫోన్ దుకాణం తెరిచి ఉంచారనే ఆరోపణలపై జయరాజ్ (59) ఆయన కుమారుడు బెనిక్స్ (31)లను సాతాంకులం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, రాత్రంతా అమానుషంగా హింసించి వారిని కోవిల్పట్టి సబ్ జైలుకు రిమాండ్ చేశారు. దీనితో ప్రజలు ఆందోళన బాట పట్టడంతో ఈ కేసును సిబిఐ విచారణ చేపట్టింది. ఈ కేసులో సీబీఐ సమర్పించిన వాదనలను కోర్టు సమర్థించింది. బాధితులను సాతాంకులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, తప్పుడు కేసులో ఇరికించి, రాత్రంతా దారుణంగా కొట్టారని కోర్టు అంగీకరించింది. పోస్ట్‌మార్టం నివేదికల ప్రకారం, వారి మరణాలు అనారోగ్యం వల్ల కాకుండా, కర్రలు మరియు ఇనుప రాడ్లతో చేసిన దాడుల వల్ల వచ్చిన గాయాల కారణంగానే సంభవించాయని స్పష్టమైంది. జయరాజ్ ఆరోగ్య సమస్యలపై కోర్టు వ్యాఖ్య జయరాజ్‌కు ఉపిరితిత్తుల సమస్యలు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నప్పటికీ, ఆ కారణాల వల్ల ఆయన మరణించలేదని, కస్టడీలో జరిగిన హింసే మరణాలకు నేరుగా కారణమని కోర్టు స్పష్టం చేసింది.

# కొంగాటం కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యేకు విన్నవించిన కోట్ల



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 06, నియోజకవర్గం పరిధిలోని అత్యధిక జనాభా కలిగిన వి.కోట మండలాన్ని రెండుగా విభజించి కొంగాటం కేంద్రంగా ప్రత్యేక మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కిరణ్ ఫౌండేషన్ అధినేత,పారిశ్రామిక వేత్త కోట్ల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సోమవారం ఈమేరకు కోట్ల కిరణ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి,దుశ్శాలువ కప్పి సన్మానించారు. వి.కోట మండలాన్ని విభజించి కొంగాటాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సుమారు లక్ష జనాభా ఉన్న వి.కోట మండలాన్ని యథాప్రకారం కొనసాగించడం వలన పరిపాలన సౌలభ్యంగా ఉండదని,ప్రజల సౌకర్యార్థం మండలాన్ని రెండుగా విభజించాలని డిమాండ్ చేశారు.కోట్ల విన్నపాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మాట్లాడుతూ.. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రజాభీష్టం మేరకు మండలాల పునర్విభజన జరుగుతుందని స్పష్టం చేశారు.కొంగాటం కేంద్రంగా మండలం ఏర్పాటు చేసే విషయమై అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఓవైపు ఎండ ... మరోవైపు వాన ..!

చిత్తూరు : పెన్ పవర్,ఏప్రిల్ 6:రాబోయే 3 రోజుల్లో తిరుపతి నుండి శ్రీకాకుళం వరకు కోస్తా ఆంధ్ర అంతటా పొడి, తడి గాలుల కలయిక ఏర్పడి మండే ఎండల నుండి ఉపశమనం కలిగించనుండగా, రాయలసీమ, తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు 40-42 డిగ్రీల సెల్సియస్‌కు చేరి ఎండల తీవ్రత కొనసాగనుంది. దీనికి అనుగుణంగా అనకాపల్లి, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, వైజాగ్, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ (విజయవాడతో సహా), కృష్ణా జిల్లాలకు తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షాల హెచ్చరికలు, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు మోస్తరు నుండి చెదురుమదురు వర్షాల హెచ్చరికలు, అలాగే చిత్తూరు, నంద్యాల, కర్నూలు, వైఎస్ఆర్ కడప, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య జిల్లాలకు ఎండల హెచ్చరికలు జారీ చేయబడ్డాయి.

